17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 29 జనవరి 2024 | పేజీలు 11

## జిల్లా రైతులకు జగనన్న క్షమాపణ
# చెప్పాలి..
### ఏపీపీసీసీ చీఫ్ వైఎస్.షర్మిల



- బిజెపికి టిడిపి వైఎస్ఆర్సిపిలు బానిసలుగా వ్యవహరిస్తున్నారు
- ప్రత్యేక హెూదాను నిర్లక్ష్యం చేశారు
- ప్రాజెక్టు అనంత అనే కార్యక్రమాన్ని నీరుగార్చిన నీచ చరిత్ర వీరిది

జిల్లా రైతాంగానికి జగనన్న బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. నగరంలోని లలిత కళా పరిషత్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న అనంతరం శ్రీకాకుళం నుంచి ప్రారంభించిన జిల్లాల పర్యటన నేపథ్యంలో ఆదివారం జిల్లాకు విచ్చేశారు.

04 పేజీలో

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:

ఈ సందర్భంగా ఆమెకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నగరంలో ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీ కొనసాగింది. అనంతరం లలిత కళాపరిషత్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్య క్రమంలో





## జగనన్నతోనే
## పేద కుటుంబాలకు
# భవిష్యత్తు

**అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే ఏకైక సీఎం జగన్**

**ఎన్నికల యుద్ధానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా కదలాలి**

**కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆదివారం కళ్యాణదుర్గం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల యందు పర్యటించారు. ముందుగా సెట్టూరు చింతర్ల పల్లి అయ్యగార్లపల్లి పెరుగు పాలెం కనుకూరు ములకలేడు తిప్పనపల్లి గ్రామాల యందు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ల 9 నెలల పాలనలో రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు ఎవరికీ ఆకలి చావులేకుండా ప్రతి ఒక్కరూ గౌరవంగా తలెత్తుకొని బ్రతికేలా సుపరిపాలన అందించ గలిగారని స్వాతంత్ర భారతదేశ చరిత్రలో నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు నా మైనార్టీలు అంటూ వారిని అక్కున చేర్చుకున్న మొట్టమొదటి నాయకుడు మన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, సామాజికంగా వెనుకబడిన వారిని అభివృద్ధి దిశగా

మిగతా 2లో

## బీసీలను ఇబ్బంది పెట్టిన
# వారిని వదలం!!

- ఈ ఐదేళ్ల కాలంలో బీసీలపై అనేక దాడులు జరిగాయి..
- బీసీలకు ప్రాధాన్యం ఇచ్చింది.. ఇచ్చేది తెలుగుదేశం పార్టీ మాత్రమే...
- జయహెూ బీసీ సభలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో బీసీలను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరిని వదిలేది లేదని మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జయహెూ బీసీ సభ అట్టహాసంగా సాగింది. బీసీ విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రామగిరి మండల కేంద్రానికి వచ్చిన పరిటాల సునీతకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వందల మంది టిడిపి శ్రేణులు తెలుగుదేశం జెండాలు పట్టుకొని భారీ ప్రదర్శన నిర్వహించారు. దీంతో రామగిరి మండల కేంద్రం మొత్తం పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన జయహెూ బీసీ సభలో మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ బీసీల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వ్యాఖ్యానించారు. ఆరోజు బడుగు బలహీన వర్గాలకు ఎదురవుతున్న అవమానాలను చూసి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో పేద వర్గాలు ముఖ్యంగా బీసీలు పడుతున్న ఇబ్బందులను చూసి ఆరోజు పరిటాల రవీంద్రను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారన్నారు. ఆ రోజు నుంచి ఆయన చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల కోసం మరి ముఖ్యంగా బీసీలకు అండగా నిలబడ్డారన్నారు. ఏ కష్టం వచ్చినా వారిని ముందు ఉండి నడిపించిన నాయకుడు పరిటాల రవి అన్నారు. ఆ తర్వాత చంద్రబాబు నారా లోకేష్ కూడా బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీలకు కార్పొరేషన్లు పెట్టామంటూ ఘనంగా

మిగతా 4లో



## యువ చైతన్య రథయాత్ర
# విజయవంతం

03

-జనసంద్రంగా మారిన పెద్దవడుగూరు

-బాణా సంచాలతో, పూల వర్షంతో సందడి వాతావరణం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు వైసిపి

## రూ.2లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే వైవిఆర్



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం ములకలపెంట గ్రామానికి చెందిన వాల్మీకి మహర్షి దేవాలయానికి ఆదివారం ఆ గ్రామ పెద్దలు మరియు ఎంపీటీసీ సర్పంచ్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు స్థానిక ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవెంకటరామిరెడ్డి గ్రామంలో ఉన్న వాల్మీకి మహర్షి దేవాలయానికి రెండు లక్షలు రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ విరాళంను అందజేయడంతో ఆ గ్రామ ప్రజలు మరియు వాల్మీకి సోదరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## సేవ చేయడమే లయన్స్ క్లబ్ ఉద్దేశం

అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో నాలుగో తారీఖు ఉచిత కంటి ఆపరేషన్లు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు తిరుపతి నాయుడు అధ్యక్షురాలు ప్రకటన విడుదల చేశారు. లైన్స్ లైన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని లైన్స్ క్లబ్ స్థాపించారు. అందులో భాగంగానే ఫిబ్రవరి మొదటి వారంలో లైన్స్ క్లబ్ కు ప్రతి ఒక్కరూ మండలంలో ఉన్న వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ముఖ్యఅతిథిగా హాజరైన చెన్నకేశవరెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పామిడి పట్టణం ఏడో వార్డు ఇన్చార్జ్, తుల్లాబాయ్ చెల్లెలి మంచి మాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజానాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి ఆదివారం హాజరయ్యారు. చెన్నకేశవరెడ్డికి తుల్లా పై కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ధన్యవాదాలు మనకెందుకు మనమందరం కుటుంబ సభ్యులం ఇక్కడికి రావడం నా బాధ్యత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఎన్నోసార్లు తెలియజేశారు. ఏ కార్యకర్త అయినా నా కుటుంబ సభ్యులే అని తెలియజేశారు. నేను కూడా ఎమ్మెల్యే అడుగుజాడలు నేర్చుకుంటున్నాను. కనుక ప్రతి ఒక్క కార్యకర్త నా కుటుంబ సభ్యులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, బోరు పుల్లయ్య, నగేష్ యాదవ్, చుక్కల సూరి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి హోదాలో బిఎస్ కృష్ణారెడ్డి ఉరవకొండలో హెలిప్యాడ్ వద్ద టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. చంద్రబాబు నాయుడును శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి అత్యంత ముఖ్యమైన అనుబంధ సంస్థ లీగల్ సెల్ అని ఈ సందర్భంగా తెలియజేశారు. నియోజకవర్గ పరిస్థితులు గురించి, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

## జగనన్నతోనే పేద కుటుంబాలకు భవిష్యత్తు

మొదటి పేజీ తరువాయి

నడిపిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన నాయకుడు జగన్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మహిళలకు అనేక పదవులు ఇచ్చారని ఎవ్వరూ ఊహించని విధంగా దళితులను రాజ్యసభకు పంపడం జరిగిందని పేదలను ఉన్నత స్థితికి తెస్తూ సంక్షేమం అభివృద్ధితో సుపరిపాలన అందిస్తున్న ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ప్రతి ఒక్క కార్యకర్త సైన్యం ల కదలాలని అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య ఆంగ్ల విద్య అందాలన్నా రాష్ట్రంలో రైతుకు మంచి జరగాలన్న గౌరవంగా వ్యవసాయం చేయాలన్న ఇంటి వద్దకే ఎరువులు రావాలన్నా పంటను అక్కడికక్కడే అమ్ముకోవాలన్నా జగనన్నే మళ్లీ సీఎం కావాలని అన్నారు. పేదవాడు జన్మభూమి కమిటీల వద్ద తలదించుకోకుండా ఎవరి వద్ద చేతులు కట్టుకోకుండా నేరుగా ఇంటింటికి సంక్షేమ ఫలాలు చేరాలన్న మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్న జగనే ముఖ్యమంత్రి కావాలని అందుకే ప్రతి వైయస్సార్సీపి సభ్యుడు జగనన్న శ్రేయోభిలాషులు అందరూ సైన్యమై కదలి మరొక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో పూర్తి నిబద్ధతతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న యాదవ్, జడ్పిటిసి కే మంజునాథ్, మండల వైసీపీ మాజీ కన్వీనర్ సోమనాథ్ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎర్రి స్వామి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, మెడికల్ స్టోర్ రమేష్, విరుపాక్షి గౌడ్ , ఎమ్మెస్ హనుమంత రాయుడు, బోయ తిప్పేస్వామి, పోస్ట్ రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య , ప్రతాప్, మహాలింగా, మైనార్టీ నాయకులు కాసింసాబ్, విజయ్ కుమార్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌కు బారులు తీరిన విద్యార్థులు

### వందలాది మందితో కిటకిటలాడిన హైస్కూల్



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కుందుర్పిలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వదాన్య జనసొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన టాలెంట్ టెస్ట్ కు మండల వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు బారులు తీరడంతో కుందుర్పి హైస్కూల్ ప్రాంగణం కిక్కిరిసింది. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన టాలెంట్ టెస్ట్ లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిది, పదో తరగతిలు చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు పకడ్బందీగా ఏర్పాటు చేసిన ఈ టెస్టులో మండల వ్యాప్తంగా 750మంది విద్యార్థులు హాజరు కాగా, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాధాస్వామి విద్యాలయం, విలువల బడి సిబ్బంది ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువు ఒక్కటేనని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభను వెతికి వారికి భవిష్యత్తు పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు ప్రోత్సహించడం కోసం ఏర్పాటు చేశామనిఎస్కే లెనిన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకారమందించిన ఎంఈఓ లు తిప్పేస్వామి, ఓబుళపతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టప్పకు ప్రత్యేక బందోబస్తు నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ధన్యవాదాలు. ఇందులో మొదటి పది స్థానాలు దక్కించుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 5న ప్రముఖవక్తుల చేతులమీదుగా అవార్డు ప్రధానోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సేవకర్త కంబాల తిమ్మారెడ్డి, ప్రముఖ సాహితీవేత్త ఆది ఆంధ్ర తిప్పేస్వామి, స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టియు) రాష్ట్రనేత కృష్ణమూర్తి, ఎస్టియు నాయకులు వై.రాజు, రేవన్న, శివన్న, సుబ్బరామప్ప, అనేకమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాధాస్వామి స్కూలు కరస్పాండెంట్ టి.రాజు, రాధాస్వామి స్కూలు ఉపాధ్యాయులు, విలువల బడి కోఆర్డినేటర్లు లక్ష్మణమూర్తి, బొమ్మలింగ, రఘువీర, శ్రీకాంత్ దిలీప్ విలువలబడుల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు మండలంలోని అనేక మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ కింద రూ.88కోట్లు ప్రకటించినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జీడిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.88కోట్లు ప్రకటించినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆసరా సభలో పాల్గొనడానికి ఉరవకొండకు వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి ఆర్ అండ్అర్ ప్యాకేజీ వేగవంతం చేయాలని రూ.88కోట్లు ప్రకటించినందుకు మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, అంకంపల్లి సర్పంచు రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి నాయకులు శ్రీనివాసరెడ్డి, గాలి బ్రహ్మయ్య, గంగాధర, అశోక్ తిమ్మప్ప, హనుమంతప్ప, హనుమంత రాయుడు, ధనంజయ, జీడిపల్లి ప్రజలతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం సిఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి మరియు ఉరవకొండ నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండువగా శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలు

### ఐక్యతతో ముందుకు వెళ్దాం - వక్తల పిలుపు



కుందుర్పి, మేజర్ న్యూస్ : బలిజలందరూ ఐక్యతతో ముందువెళ్దామని పలువురు బలిజ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు పాముురాజు వెంకటేష్ రాయలసీమ బలిజ సంఘం అధ్యక్షులు రమేష్, జిల్లా నాయకులు, అడ్వకేట్ వీరన్న, లక్ష్మీనరసయ్య, తాలూకా నాయకుడు కట్టరాజు, నూనె సాగర్, హాజరయ్యారు. శ్రీకృష్ణదేవరాయ చిత్రపటంతో అనేక పూర్ణ కుంభాలతో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నుండి గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాల నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో బలిజలకు మంచి జరగాలంటే అందరూ ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. ప్రతి బలిజ తమ పిల్లలను ఉన్నతచదువులు చదివించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం మండల నాయకులు మలిశెట్టి రాంబాబు, నేతిరాధాకృష్ణ చలపతి, జర్నలిస్ట్ రాజు యాలంమంజునాథ్, కేశన్న, శివానంద, బాగేపల్లి రామాంజనేయులు, సోమనాథ్, లక్ష్మణమూర్తి, గ్రామంలో బలిజలు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనల పై ప్రజల్లో చైతన్యం కలిగించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శాస్త్రీయ ఆలోచన పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించాలని అప్పుడే వైజ్ఞానిక సమాజాన్ని నిర్మించగలమని మాజీ ఎమ్మెల్సీ,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.ఎం. గేయానంద్ పేర్కొన్నారు.జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం ఆదివారం టవక్లాక్ దగ్గర గల కార్యాలయంలో నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్.ఎం.గేయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన లేకపోవడం వల్ల ప్రజలు చాలా నష్టపోతున్నారని,కొన్నిసార్లు ప్రాణాల మీదకు తెచ్చుకొంటున్నారన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించాల్సినటువంటి ప్రభుత్వాలు కూడా తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలే ప్రజలను మూఢవిశ్వాసలువైపు మళ్ళిస్తున్నాయని ఆయన తెలియజేశారు. అనంతరం జన విజ్ఞాన వేదిక డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,జిల్లా కార్యదర్శి కెంచా లక్ష్మీనారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జిలాన్ భాష,నాయకులు సురేష్, రామిరెడ్డి వీరరాజు,కె.పి.చితప్ప,సాకే లక్ష్మీనారాయణ, ముత్యాలు, ప్రసాద్,శివ చరణ్,మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## 300 మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీలో చేరిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, మీటర్ రీడర్స్, ఎనర్జీ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున ఆదివారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఏఐటీయూసీలో చేరారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్లు యూనియన్ కండువాలు వే సి సాధారణంగా ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం బాలకాశి లు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు ఏ సమస్య వచ్చిన ఏఐటీయూసీ అండగా ఉంటుందని, జిల్లాలో కార్మికులు చేసే ప్రతి పోరాటంలో ముందు ఉంటామని చెప్పారు.విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ చేయకుండా ముఖ్యమంత్రి మోసం చేశాడని, ఇప్పటికైనా వీరందరినీ సంస్థలు విలీనం చేసి నేరుగా వేతనాలు ఇవ్వాలని కోరారు., రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4000 మంది మీటర్ రీడర్స్ పనిచేస్తున్నారని వీరికి సంస్థలు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, సంస్థలో నెలవారి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ముఖ్య నాయకులు ఇబ్రహీం, రమేష్ బాబు, రమాదేవి , ప్రకాష్ , కోటేశ్వరరావు, దస్తగిరి సుబ్రహ్మణ్యం. ఈ కార్యక్రమానికి జిల్లాలో అన్ని డివిజన్ నుండి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు మీటర్ రీడర్స్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులుగా రాజారెడ్డి, జనరల్ సెక్రెటరీగా ఎన్.వి రమాదేవి, జిల్లా అధ్యక్షులుగా జిలాని,వైస్ ప్రెసిడెంట్ బాలు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం, ఆఫీస్ బేరర్స్ జి ప్రకాష్, హరికృష్ణ, హెచ్.ప్రకాష్, ధనుంజయ్, నూర్ భాషా, రవి, జాయింట్ సెక్రెటరీ మంజునాథ, రమేష్ బాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఫిబ్రవరి 5న జరిగే మాదిగల మహా ధర్నాను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మాన్య మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణం నందు వినాయక సర్కిల్ నియోజకవర్గ స్థాయి మాదిగల చైతన్య మహాధర్నాను ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించినటువంటి చైతన్య మహా ధర్నాకు సంబంధించినటువంటి కరపత్రాలను ఇండియన్ గ్యాస్ మేనేజర్ కృష్ణ చేత మొదటగా విడుదల చేయించి కమిటీ సభ్యులతో విడుదల చేయడం జరిగింది. నియోజకవర్గంలో ఉన్న మాదిగలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా యొక్క ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలో జనాభా ప్రాతిపదికన రెండవ స్థానంలో ఉన్న ఎస్సీ జనాభా కు ఇంతవరకు ఒక అంబేద్కర్ భవనం నిర్మించాలని అంబేద్కర్ విగ్రహానికి స్థలం కోసం పలుమార్లు అధికారులను ప్రభుత్వ పెద్దలను విన్నవించిన పట్టించుకోవడంలేదని అదేవిధంగా గ్రామాలలో నేటికీ మౌలిక వసతులు పైన నిర్లక్ష్యం తగదని రాజకీయాలలో అన్ని పార్టీల్లో మాదిగల ప్రాతినిధ్యం పెరిగే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఆర్ పెన్నప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎంసి వన్నూరు స్వామి మాదిగ, తాలూకా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవిందు, మాదిగ తాలూకా ప్రధాన కార్యదర్శి సిరిగేదొడ్డి తిప్పేస్వామి, తాలూకా నాయకులు కోటి మెచ్చిరి రాము, కలుగోడు హనుమంతు, రాయదుర్గం మండల అధ్యక్షుడు ఎం వన్నూరు స్వామి, గుమ్మగట్ట మండల ఇన్చార్జి సతీష్, రాయదుర్గం పట్టణ అధ్యక్షుడు మనోహర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏసూప్, కలుగోడు రాము, కనేకల్ మండల నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రియా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు రియా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరన్ని మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అభినందనలతో కార్యనిర్వాహకులు మోదుపల్లి లక్ష్మీప్రసాద్, ఆవులన్న సర్పంచ్ ఆంధ్రు రామ్మోహన్, ఈ కార్యక్రమంలో డాక్టర్లు మోదుపల్లి ఉదయ్ కుమార్ ఎండి జనరల్ ఫిజీషియన్, మరియు డాక్టర్ దేవినేని గీతా స్వర్ణ ఎంఎస్ జనరల్ సర్జన్ రియా హాస్పిటల్ వారిచే వచ్చిన వారిని బిపి, షుగర్, అనారోగ్య సమస్యలను డాక్టర్లు ఉచిత వైద్య శిబిరంలో 348 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది. కొందరికి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం హాస్పిటలకు రెఫర్ చేయడం జరిగింది. వైద్య చికిత్స నిమిత్తం వచ్చిన ప్రజలకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమం శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు నిర్వహించడం జరిగింది.

## రేపు మహిళలకు ఉద్యోగమేళా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకంగా ఈనెల 30వ తేదీన ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. మొబైల్ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థలు మహిళల కోసం ప్రత్యేకంగా ఈ ఉద్యోగమేలాను నిర్వహిస్తు న్నామని ఆయన వెల్లడించారు. ఉద్యోగమేళాను స్థానిక ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఉప్పరపల్లి రోడ్డు, ఆర్డిటి స్టేడియం ఎదుట ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పాస్ నుండి డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. అభ్యర్థులు 18 నుంచి 26 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పకుండా 43 నుంచి 65 కేజీల లోపు ఉండాలని, ఎత్తు 145 సెంటీమీటర్లు ఉండాలన్నారు. ఉద్యోగ మేళాలో ఎంపికైన వారు నర్సాపుర ఇండస్ట్రియల్ ఏరియా, కోలార్ ఏరియాలో ప్రొడక్షన్ ఆపరేటర్స్ టెక్నికల్ ఆపరేటర్స్ గా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. వారికి రూ. 18715, పీఎఫ్ ఈఎస్ఐ తో పాటు వెయ్యి రూపాయల అటెండెన్స్ బోనస్ను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30వ తేదీన తమ రెజ్యూమ్ బయోడేటా తో హాజరు కావాలన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** తాడిమరి మండలం చిలకొండపల్లి గ్రామంలో ఆదివారం నాడు ధర్మవరం తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పరిటాల శ్రీరామ్ చేరగానే ప్రజలు రెట్టించిన ఉత్సాహం అభిమానంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం తెదేపా నాయకులు గ్రామ ప్రజలు ఆయనను వ్యక్తిగతంగా పలకరించడానికి పోటీ పడ్డారు అదే విధంగా ఆయనకు పూలమాలలు శాలువాలతో ప్రజలు సత్కరించారు అనంతరం పరిటాల శ్రీరామ్ గ్రామంలోని ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను కనుగొంటూ బాబు షూటింగ్ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం వచ్చిన మండల నాయకులకు తెదేపా కార్యకర్తలకు కొణిదెల రాజశేఖర్ సాయి ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలపై

## ఫిబ్రవరి 1న కలెక్టరేట్ల ముట్టడి

### ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఫిబ్రవరి 1న జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ప్రకటించారు. ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన ఆదివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల విచ్చేసి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి విడాలని డిమాండ్ చేశారు. పిఆర్సి అమలు చేయాలని లేదా ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ల ముట్టడికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఏపీటీఎఫ్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా నూతన కార్యవర్గము రాష్ట్ర అధ్యక్షురాలు చిన్నపాటి మంజుల, రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, కె రవికుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ సి రాజుద్దీన్, ఉపాధ్యక్షులుగా నాగరాజు మోహన్ రెడ్డి బొమ్మయ్య పాపిరెడ్డి గాయత్రి ,సతీష్, కార్యదర్శులుగా డేనియల్ ,నరేష్, రాష్ట్ర కౌన్సిలర్లుగా బి వెంకటేశ్వర్లు, హనుమప్ప, రామాంజనేయులు, సర్దార్ వలి, రమణ అంజలీదేవి ,సుభద్ర ప్రేమావతి ,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వన్నప్ప, కే రవి, కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. సదస్సులో ముఖ్య అతిథులుగా అనంత ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఏడిసీసీ చైర్మన్ లిఖిత, ఏ పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు బి నర్సింహులు, రఘురాం రెడ్డి , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### యువ చైతన్య రథయాత్ర

## విజయవంతం

మొదటి పేజీ తరువాయి



వైఫల్యాలు ఎత్తిచూపే విధంగా చేపట్టిన యువ చైతన్య బస్సు యాత్ర చేపట్టిన విషయం విజేతమే. ఈ ఈ బస్సు యాత్ర గత 13 రోజులుగా పెద్దవడుగూరు మండల పరిధిలోని గ్రామాలు పర్యటిస్తూ ఆదివారం ముగింపుకు చేరుకుంది. బస్సు యాత్ర ముగింపు సందర్భంగా పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి తరలివచ్చారు.

#### ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ జెసి ఫ్యామిలీకె

మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఎంపీ జేసీ పవన్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి టికెట్లు జెసి ఫ్యామిలీకి చంద్రబాబు కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ 2019 సం నుంచి పార్టీ కోసం కష్టపడి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నానని తనపై 88 కేసులు నమోదయాని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నే ఒక జెసి ఫ్యామిలీ నే అనేక విధాలుగా సమస్యలపైపోరాడి ఆర్థికంగా దెబ్బతిన్నామన్నారు. కనుక చంద్రబాబు నాయుడు తమకే ఎంపీ ఎమ్మెల్యే టికెట్ ప్రకటిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జెసి ఫ్యామిలీ పై చంద్రబాబుకు నమ్మకం ఉందని సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారం నమ్మవద్దని అన్నారు

#### పత్తి రైతుల విషయంలో వైసిపి ప్రభుత్వం పూర్తి విఫలం

మండల వ్యాప్తంగారైతుల నుంచి పత్తి కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తాగునీరు విషయంలో ప్రభుత్వం ప్రజలు వ్యతిరేకంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటి పరిష్కారం దిశగా అడుగులు వెయ్యబోతున్నట్లు తెలిపారు. బస్సు యాత్రల సందర్భంగా పలు సమస్యలపై చర్చించినట్లు ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారం చూపుతానని గత ఎన్నికల సమయంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పెద్దవడుగూరు మండలం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి అధిక మెజార్టీ కచ్చితంగా వస్తుందని వ్యక్తం చేశారు.

జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అంతమయ్యే రోజు దగ్గరపడిందని రైతుల పక్షాన పూర్తి విఫలమైందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి వైసిపి ప్రభుత్వం అంతం చేయడానికి సిద్ధమని అన్నారు.



### ప్రజ్ఞ వికాస పరీక్ష

## జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ విద్యావేత ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4న జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గనే నాయక్ భవన్ లో పరీక్ష కరపత్రాలను విడుదల చేశారు. పరమేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థుల్లో ప్రతిభను బయటకు తీయడం కోసం జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో టాప్ టెన్ మెంబెర్స్ కు ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజ్ఞ వికాసం పరీక్ష ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం ఉదయం 10:00నుంచి 12:30 వరకు ప్రధాన పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైటిసి రమేష్, సిద్దు, వంశీ, గిరి, రజిత, జిల్లా సహా కార్యదర్శులు సూర్య ప్రకాష్,అశోక్, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కేయూ వంశీ,సోము తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

## అనంత ఫిలిం సొసైటీ 6వ లఘు చిత్రోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని యాపిల్ ఫంక్షన్ హాల్లో అనంత ఫిలిం సొసైటీ అధ్యక్షులు ఫిలిం డైరెక్టర్ రషీద్ భాష ఆధ్వర్యంలో ఆదివారం అనంత ఫిలిం సొసైటీ ఆరవ లఘు చిత్రోత్సవం ఘనంగా నిర్వహించారు నిర్వహించారు. అధ్యక్షులు రషీద్ భాష మాట్లాడుతూ లఘు చిత్రాలు తీసే వారికోసం ప్రతి సంవత్సరం ప్రోత్సకారాన్ని అందజేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని, వారికి 2024 సంవత్సరం నగదు బహుమతులను కూడా ప్రకటించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. 21 వివిధ కేటగిరీలలో అవార్డులను ప్రకటించడం జరిగిందన్నారు. ఉత్తమ జూలి అవార్డు కు 5000 రూపాయలు, ద్వితీయ, తృతీయ బహుమతులకు 10 వేల రూపాయలు, సాంస్కృతిక వారసత్వం మీద5 వేల రూపాయలు ఉత్తమ కొరియోగ్రఫీలకు 5,000 రూపాయలు అందజేశారు. దాదాపు 100 మంది దాకా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హనుమంతు,డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి, డిస్కవర్ అనిల్ కుమార్, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి , జి ఎం ఎస్ గ్యాలరీ సురేష్ కుమార్, ఆర్ టి ఐ అధ్యక్షుడు హెూన్నూరప్ప, సంధ్య మూర్తి, కంబదూరి షేక్ నబి రసూల్, మనం ఫౌండేషన్ చక్రవర్తి, జాకీర్ హుస్సేన్, వీర నరసింహారెడ్డి, జూలీ పర్సన్స్ కట్ట వెంకట్, వెంకటేశ్వర ఆర్ ప్రభు, యాంకర్ రమేష్, యాంకర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనహాల్ మండలంలో పర్యటించిన వైసిపి యువ నాయకుడు మెట్టు విశ్వనాథ రెడ్డి



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం పరిధిలో సిద్ధరాంపురం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్ధరాంపురం గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, అభిమానులు, ప్రజలు మెట్టు విశ్వనాథ రెడ్డికి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రజలు ఆప్యాయంగా పలకరించి అన్న తప్పకుండా జగనన్నకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని స్థానిక ప్రజలు మెట్టు విశ్వనాథ్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, స్థానిక సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశు, అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, రాజ్ కుమార్, వైసీపీ ఎంపీపీ, రమేష్, మాజీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, పరమేశ్వర, పయ్యావుల సత్యన్నా, జయరాం రెడ్డి, లక్ష్మీనారాయణ, ముక్కన్న, మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహ రథసారతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన కూటమి
# గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పేర్కొన్నారు.జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఇటీవలే పార్టీలో చేరిన అనంతపురం సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి తో కలసి ఆదివారం స్థానిక సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టి సి వరుణ్ మాట్లాడారు. కాయగూరల లక్ష్మి పతి వంటి సీనియర్ నాయకులు జనసేన పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం అందర్నీ కలుపుకొని పనిచేస్తామన్నారు. కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూనిబద్ధత చిత్తశుద్ధి కలిగిన పవన్ కళ్యాణ్ సారధ్యంలోని జనసేన పార్టీలోకి చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా జనసేన బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో అనంతపురం అర్బన్ టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలని పవన్ కళ్యాణ్ ని కోరానని.. కచ్చితంగా అనంతపురం లో జనసేన పార్టీని గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కాయగూరల లక్ష్మీపతిని పార్టీలోకి ఆహ్వానిస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, బాలసముద్రం ఎంపీటీసీ అమర కార్తికేయ, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్దు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రా.. కదలిరా సమావేశానికి తరలివచ్చిన జన సైనికులకు కృతజ్ఞతలు

### జనసేన పార్టీ ఉరవకొండ ఇన్చార్జి గౌతమ్ కుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రా.. కదలిరా సమావేశంలో భాగంగా రెండు రోజుల క్రితం శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేసిన జన సైనికులకు జనసేన పార్టీ ఉరవకొండ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం జనసేన నాయకులు గౌతమ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో జరిగిన చంద్రబాబు సమావేశానికి ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున జన సైనికులు తరలివచ్చి సభను జయప్రదం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో జనసేన పార్టీ కార్యకర్తలు, జనసేనాని పవన్ కళ్యాణ్ అభిమానులు సభకు హాజరై తమ జోష్ చూపించి సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లు తెలిపారు. సభను విజయవంతం చేసిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, సమావేశానికి భారీగా తరలివచ్చిన ప్రజానీకానికి గౌతమ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు.

## రా.. కదలిరా సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### పిఎసి చైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం పట్టణ శివారు జాతీయ రహదారి పక్కన రెండు రోజుల క్రితం ( శనివారం ) జరిగిన చంద్రబాబు సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చి, సభను విజయవంతం చేసిన ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు, తెదేపా నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ ఒక ప్రకటనలో చెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబును ఉరవకొండ నుంచి వీడ్కోలు పలికిన అనంతరం శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తొలుత సమావేశాన్ని విజయవంతం చేయడానికి ఎంతో శ్రమించిన తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రతి తెదేపా కుటుంబ సభ్యులకు, జన సైనికులకు నమస్కారములు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రా.. కదలిరా సమావేశం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఇంత పెద్ద ఎత్తున ప్రజలు హాజరై రోడ్లపై నిలిచిపోవడమే సమావేశం విజయవంతానికి నిదర్శనంగా తెలిపారు. తెదేపా నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు క్షేత్రస్థాయిలో విశేషంగా పనిచేయడం, ప్రజానీకం సైతం పార్టీపై ఉన్న నమ్మకానికి స్పందించి భారీగా తరలి రావడం రానున్న ఎన్నికల్లో తెదేపా జనసేన పార్టీ ప్రభుత్వం రావడం ఖాయం అన్న విషయాన్ని స్పష్టం చేసినట్లు కేశవ్ తెలిపారు. సమావేశం ఇంత పెద్ద ఎత్తున విజయవంతం అయిందంటే ప్రజలు గతంలో తెదేపా చేసిన అభివృద్ధి సంక్షేమ విధానాల పట్ల ఉన్న నమ్మకమేనని, ప్రస్తుత 56 నెలల జగన్ ప్రభుత్వ పాలనలో కనిపించని అభివృద్ధిని గ్రహించి చంద్రబాబు సమావేశానికి పెద్ద ఎత్తున తరలి వచ్చినట్లు పేర్కొన్నారు. భారీ ఎత్తున హాజరైన ప్రజానీకం తెదేపా మీద మా బాధ్యత మరింత పెంచినట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు మీద నమ్మకం ఉంచి తెదేపాని గెలిపిస్తున్నాం అనే సందేశాన్నిచ్చిన ప్రజానీకానికి ఎమ్మెల్యే కేశవ్ ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. పార్టీ విధేయులుగా ఉన్న చాలామంది చంద్రబాబును కలవాలన్న తపన, తాపత్రయంతో ప్రయత్నం చేశారని, కలవలేని వారు ఎవరు సహనం కోల్పోవద్దని, సమయబావం లేదన్న విషయాన్ని గుర్తించాలని, త్వరలో రానున్నది తెదేపా ప్రభుత్వమేనని ఆయనను కలిసే అవకాశం రాకపోదన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలని కోరుతున్నట్లు తెలిపారు. సభ విజయవంతానికి కృషిచేసిన ప్రజానీకానికి, క్షేత్రస్థాయిలో సమావేశాన్ని జయప్రదం చేసేందుకు విశేషంగా కృషిచేసిన ప్రతి కార్యకర్తకు, ప్రత్యేకంగా జనసేన పార్టీ జన సైనికులకు శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.



## బీసీలను ఇబ్బంది పెట్టిన వారిని వదలం!!

మొదటి పేజీ తరువాయి

చెప్పుకునే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ఐదేళ్లలో కనీసం ఒక రూపాయి అయినా నిధులు విడుదల చేశారా అని ప్రశ్నించారు. ఒక్క బీసీ కైనా రుణం ఇచ్చారా అని నిలదీశారు. గుడికట్ల పూజారి నాగరాజు విషయంలో పోలీసుల వ్యవహరించిన తీరును ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. ఒక దేవుని పూజ చేసే పూజారిని మద్యం కేసులో ఇరికించాలని చూసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. . . ఇటు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు తమ స్వార్థం కోసం అన్నదమ్ముల తగాదాలను కూడా వాడుకుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కచ్చితంగా బీసీలకు మరింత న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బీసీలపై దాడులను అడ్డుకోవాలని వారికోసం ఒక రక్షణ చట్టాన్ని కూడా తెలుగుదేశం పార్టీ తీసుకొస్తుందని స్పష్టం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనలకు వస్తున్న జనం చూస్తుంటే మన పార్టీ విజయం ఎప్పుడో ఖాయమైందని వ్యాఖ్యానించారు. రామగిరి మండలంలో తాను 6వేల పైచిలుకు మెజారిటీ వస్తుందని ఆశిస్తున్నానని మీరంతా నేటి నుంచి ఈ 6వేల మెజారిటీనికి మించి ఎలా సాధించాలన్నదానిపై దృష్టి పెట్టాలని సూచించారు. మరో 75రోజుల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుందని.. అప్పటి నుంచి ప్రజా పాలన సంక్షేమ, అభివృద్ధి పాలన అంటే ఏంటనేది చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు ,రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామా యాదవ్, రాప్తాడు మహిళా అధ్యక్షురాలు మజ్జిగ సుకన్య, రాప్తాడు అధ్యక్షుడు చిత్తరంజన్ ,రాప్తాడు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, మండల యూనిట్ ఇంచార్జ్ శివకుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, రామగిరి మండలం టిడిపి ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ,గ్రామ కమిటీ యూనిట్ ఇన్చార్జి గుర్రం శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు, బిసి నాయకులు పాల్గొన్నారు .

## జిల్లా రైతులకు జగనన్న క్షమాపణ చెప్పాలి

మొదటి పేజీ తరువాయి



ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మండిపడ్డారు. రైతాంగానికి ఎంతో మేలు చేసి సబ్సిడీ ద్వారా ఆనాడు వైయస్సార్ రైతాంగాన్ని ఆదుకున్నారని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు వాటిని పూర్తిగా విస్మరించి రైతులను నిండా మోసం చేశాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీలో కేవలం బిజెపికి బానిస పార్టీలుగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడంలో పార్టీలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హోదాను పూర్తిగా విస్మరించి ఇక్కడి ప్రజలకు మోసం చేశారన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా నిండా ముంచిందని తెలిపారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జిల్లాకు చెందిన రఘువీరారెడ్డిల కృషితో ప్రాజెక్ట్ అనంతను జిల్లాకు తీసుకు వచ్చారన్నారు. దీని ద్వారా రూ. 8 వేల కోట్ల లబ్ధి చేకూరేదని తరువాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని పూర్తిగా విస్మరించాయ న్నారు. దీని ద్వారా అనంతపురం జిల్లా పూర్తిగా వెనుకబడిపోయిం దన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రస్తుత ప్రభుత్వాలే అని మండిపడ్డారు. ప్రాజెక్టు అనంత అమలై ఉంటే జిల్లాలోని యువతకు నిరుద్యోగులకు రైతులకు ఎంతో మేలు జరిగేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధోగతి పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు. రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్‌ను ఆదరించాలని ఆమె కోరారు.

### భారతరత్న బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం భారీ ఊరేగింపు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో త్వరలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని, అట్టడుగు వర్గాల బాగు కోసం మహనీయులు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉంటామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. మూడవ వార్డు జోగప్ప బావి వద్ద అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ లో భాగంగా మహనీయుని విగ్రహాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని దళిత సంఘాల నాయకుల సమన్వయంతో యువజన సంఘం ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం నుంచి ప్రధాన రహదారి వెంబడి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గడియార స్తంభం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆవిష్కరణ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సాధ్యమైనంత త్వరలో మహనీయులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, సూపర్ మార్కెట్ నిర్వాహకులు రాజు, దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, కోనాపురం ఎర్రి స్వామి, పెద్దముష్టూరు రామకృష్ణ, యువజన సంఘం సభ్యులు మోహన్, కృష్ణ, తేజ, చాముండేశ్వరి, కిషోర్, అజిత్, సురేష్, సాయి గిరి, కార్తీక్, చైతన్య, భవాని, హరినాథ్, హనుమేష్, సూర్యనారాయణ, రంగముని, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్ షర్మిలకు అపూర్వ స్వాగతం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తిరుపతి నుండి అనంతపురంలో నిర్వ హిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావే శానికి వెళుతూ మార్గ మధ్యలో గల ముది గుబ్బకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల కు ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పూలమాలతో అపూర్వ స్వాగతం పలికారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల ముది గుబ్బ మీదుగా వెళు తున్న సమాచారం తెలుసుకున్న ప్రజలు ఆమెను చూడడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి వచ్చారు. షర్మిల వాహనం స్థానిక బస్సు షెల్టర్ వద్దకు రాగా పెద్ద ఎత్తున గుమి కూడిన ప్రజలు, కాంగ్రెస్ నాయ కులు వాహనం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు హెూదాలో మొదటిసా రిగా షర్మిల ముదిగు బ్బకు రాగా, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి, పూలమాలలు వేసి ఆనందం వ్యక్తం చేశారు, ఆమెకు మద్దతుగా నినాదాలు చేశారు. దారి పొడవు నా వేచి చూస్తున్న ప్రజలకు షర్మిల అభి వాదాలు చేశారు. అనంతపురంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు నిసార్అహ్మద్, బాసి నేని ప్రభాకర్ తదితరు నాయకులు వెంట తరలివెళ్లారు.

## నూతన సిఐలను కలిసిన మానవహక్కుల కౌన్సిల్ సంఘం నాయకులు



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణం నూతనంగా బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ శ్రీనివాసులని, రూరల్ సీఐ ప్రసాద్ బాబుని ఆదివారం మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జిల్లా సెక్రటరీ నాగయ్య,రాయదుర్గం నియోజకవర్గం ప్రెసిడెంట్ జబిఉల్లా ఆధ్వర్యంలో టీం సభ్యులు ఎర్రిస్వామి, ప్రేమ్,సుహెల్,శంకర్, మహిళా సభ్యులు భారతి, అనిత,రోజా,పూర్ణిమ తదితరులు పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసి మానవహక్కులపై ముఖ్య విషయాలు చర్చించి సన్మానించారు.

## జటాయువు మోక్షఘాట్ అభివృద్ధికి కృషి

### - ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్



లేపాక్షి మేజర్ న్యూస్: జటాయు మోక్షగాట్ అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో గల పురాతన మైన ప్రపంచ ప్రసిద్ధిగాం చిన శ్రీ వీరభద్ర దుర్గా పాపనాశేశ్వర దేవాలయం సమీపంలోని జటాయు మోక్షగాట్ పరిసరాలను ఆదివారం నాడు ఆలయ కమిటీ చైర్మన్ పరిశీలించాడు. అనంతరం ఆలయం నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఎందుకు ఆగాయో హారా తీశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇటీవలే ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంపిక కావడం జరిగిందన్నారు. అయితే బాధ్యతలు తీసుకున్న క్షణం నుండి ఆలయ అభివృద్ధి ధ్యేయంగా ఆరా తీస్తుంటే కొన్ని సంవత్సరాల క్రితం జటాయు మోక్షగాట్ లో జరుగుతున్న పనులు అర్ధాంతరంగా నిలిచాయని గ్రామ పెద్దల ద్వారా తెలుసుకున్న వెంటనే తాను జటాయుబ్ మోక్షగాట్ పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులతో చర్చించిన పిమ్మట మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అక్కడినుండి టీటీడీ అధికారులతో చర్చించి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఆయన వెంట వైకాపా నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ సమావేశానికి భారీగా తరలిన శ్రేణులు

రొళ్ల, మేజర్ న్యూస్: రొళ్ల మండలం నుంచి ఆదివారం అనంతపురంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమావేశం ఉన్నందున కన్వినర్ గౌడప్ప ఆధ్వర్యంలో 10 వాహనాలలో ఊరేగింపుగా వెళ్లారు. పట్టణంలో సర్కిల్ నందు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ వర్ధిల్లాలని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అనంతపురం వెళ్లారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు

- జగన్ పాలనలో ఏ సామాజికవర్గంలోనూ సంతోషం లేదు
- మరో 74 రోజులలో ఎన్నికలు
- విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాం
- తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్
- తెదేపాలోకి కొనసాగుతున్న చేరికల పర్వం



**కదిరి, మేజర్న్యూస్ :** గత ఎన్నికల సమయంలో ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టేశారని కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. కదిరి పట్టణంలోని టింబర్ హమాలీ యూనియన్ సభ్యులు, 18వార్డుకు చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, సతీమణి షాహిన్, వారి మిత్ర బృందం, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున కందికుంట సమక్షంలో తెదేపాలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు మరో రెండు నెలలో రానున్నాయని, ఇప్పటికే టిడిపి, వైసీపీ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని, వైసీపీ అభ్యర్థిని ప్రకటించినప్పటి నుంచి తెదేపాలోకి భారీగా చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఏమాత్రం నియోజకవర్గం, ప్రజలకు, కనీసం వారి పార్టీ శ్రేణులకు సంబంధం లేని వ్యక్తులను పోటీలోకి దించడం, ఆ పార్టీ వారికే శరాఘాతంగా మారిందని భావించి వైసీపీ కార్యకర్తలు పార్టీలోకి చేరడం జరుగుతోందని, ఈ వాస్తవాన్ని ఎవరు ఒప్పుకొన్నా.. ఒప్పుకోక పోయినా వాస్తవమన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏ సామాజికవర్గం కూడా సంతోషం లేదని విమర్శించారు. ఈ ముఖ్యమంత్రి అహకార దోరణితో వ్యవహరిస్తూ, ఎవరిని పోటీలో పెట్టినా ప్రజలు గెలిపిస్తారనే అహకార దోరణి ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు. రానున్న ఎన్నికలలో తెదేపా పార్టీ అధికారం చేపడుతుందని, తెదేపా ఎమ్మెల్యేలు కూడా మంచి రాజకీయాలు చేస్తారన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాటు పడుతానని, మీ భవిష్యత్తు కోసం..అభివృద్ధికి కృషి చేస్తానని, విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా మీటు ఉంటూ మీ మనిషిగా, మీ కష్టనష్టాలను చూశానని, కదిరి నియోజకవర్గ అభివృద్ధి, మీ కుటుంబాలు బాగుపడేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువత తెదేపాను గెలిపించకోవడానికి ముందుకొస్తున్నారని, వారి ఆశలను తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే నెరవేర్చుతామని తెలిపారు. అమరావతి అభివృద్ధి చెందాలన్న, పోలవరం పూర్తి కావాలన్నా, రాష్ట్రం మళ్లీ గాడిలో పడాలన్నా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అందుకే ప్రజలు తెదేపాను గెలిపించడానికి సిద్దమవుతున్నారన్నారు. మరో 74 రోజలలో ఎన్నికలు జరగనున్నాయని యువత, పార్టీ శ్రేణులు ఈ గురుతర బాధ్యతను తీసుకొని, పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని, నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పవన్కుమార్రెడ్డి, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, అహ్మద్ వలీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం కోసం నేడు సిపిఎం ధర్నాలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వర్షాభావం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని సోమవారం (29వ తేదీ) జిల్లాలోని అన్ని తాసిల్దార్ ఆఫీస్ ల వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం నిర్ణయించింది. గణనాయక్ భవన్లో జరిగిన సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ముందుగా ఇటీవల మరణించిన సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు సి పెద్దన్న, ఇరిగేషన్ యూనియన్ నాయకులు సంజీవప్ప లకు జోహార్లు అర్పించింది. ఈ సందర్భంగా వి రాంభూపాల్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ అంగన్వాడి ఎస్ఎస్సి శ్రీరామ్ రెడ్డి వాటర్ కార్మికులు చేసిన సమ్మెలకు సిపిఎం అభినందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా పట్టుదలతో సమ్మెను కొనసాగించి విజయాలను సాధించిన అంగన్వాడీ మహిళలు రానున్న ప్రజా పోరాటాలకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు.

జిల్లాలో గత ఖరీఫ్, రబీ సీజన్లో పెద్ద ఎత్తున పంటలు నష్టపోయాయని వేల కోట్ల రూపాయలు పెట్టుబడి రూపంలో రైతులు నష్టపోయారని తెలిపారు ఎకరాకు 50 వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ఆందోళన చేసిన తర్వాత ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించిందని గుర్తు చేశారు లక్ష 79 వేల 815 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు సుమారుగా 6000 కోట్ల రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు కేవలం 6000 చొప్పున గరిష్టంగా రెండు హెక్టార్ల వరకు మాత్రమే పంట నష్ట పరిహారాన్ని ప్రకటించింది జిల్లాకు ప్రకటించిన 251 కోట్ల రూపాయలు సంక్రాంతి పండుగ నాటికి రైతు ఖాతాలకు జమ చేస్తామని చెప్పారు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు జమ కాలేదని విమర్శించారు ఈనెల 23న జిల్లా పర్యటన వచ్చిన ముఖ్యమంత్రి పంట నష్టపరిహారం గురించి ఏమీ మాట్లాడకపోవడం పరిహారం చెల్లింపుపై అనుమానాలకు తావునిస్తుందన్నారు. రైతులు తీవ్రమైన అప్పుల్లో కూరకపోయారన్నారు. వర్షాలు రాకపోవడంతో పాటు తుంగభద్ర డ్యామ్ లో నీళ్లు అడుగంటి పోవడంతో ఈ సంవత్సరం బోర్ల కింద వ్యవసాయం కూడా ప్రశ్నార్థకంగా మారిందని ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడానికి పంటనష్ట పరిహారం, ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని అన్ని మండల కార్యాలయ ఎదురుగా సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ధర్నా ల్లో రైతులు, కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల రంగయ్య ఎస్ నాగేంద్ర కుమార్ వి సావిత్రి బి శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు తరిమెల నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, భాస్కర్, రామిరెడ్డి, మన్నీల రామాంజనేయులు, నిర్మల, వెంకటనారాయణ, ముస్కిన్, శివ శంకర, పోతులయ్య, చెన్నారెడ్డి, నాగేంద్ర, సాకే నాగరాజు, పరమేష్, బాలకృష్ణ, ముత్తుజా పాల్గొన్నారు.

# బాబాషర్ఫోద్దీన్ ఉరుసులో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక ప్రార్థనలు



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రం లోని బాబాషర్ఫోద్దీన్ దర్గా లో బాబాషర్ఫోద్దీన్ ఉరుసు మహెూత్స వంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉరుసు నందు వేలాది మంది పాల్గొని, బాబా వారి దీవెనలు తీసుకుంటా రన్నారు. బాబాష ర్ఫోద్దీన్ ఆశీర్వచనలు ప్రజలందరిపై ఉండా లని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి దళిత ద్రోహి

**- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళితులకు అన్యాయం జరుగుతోందని, జగన్ మోహన్ రెడ్డి ఓ దళిత ద్రోహి అని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె పార్థసారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బికె పార్థసారథి మాట్లాడుతూ ఎస్సీలను జగన్ రెడ్డి ప్రభుత్వం బానిసల్లా చూస్తోందని, వైసీపీలో ఎస్సీలు తలదించుకుని బతకాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వైసీపీలో పార్టీ అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే. ఇతరులకు ఆ పార్టీలో చోటు లేదు. ఒక్క సామాజిక వర్గం చేతిలోనే పార్టీ నలిగి పోతుంది. వైసీపీ పార్టీలో ఎస్సీలకు సరైన గౌరవం దక్కలేదు. ఎస్సీలకు జగన్ రెడ్డి ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. పార్టీలో ఉన్న ఎస్సీలకు జగన్ రెడ్డి నియంతృత్వ పోకడలతో పొసకడం లేదు. చిత్తూరు, రాయలసీమ జిల్లాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ నియంతలా వ్యవహరిస్తున్నారు. సీమజిల్లాల్లో పార్టీ నాయకులు ఆయన చెప్పు చేతల్లో ఉండాలని భావిస్తున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కారణంగా రాయలసీమ జిల్లాల్లో ఎన్నో ఆరాచకాలు జరుగుతున్నాయి. ఈ అరాచక వైసీపీ ప్రభుత్వంలో పెద్దిరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నాడు. రాజ్యాంగ వ్యవస్థలను చిన్నాభిన్నం పెద్ది రామచంద్రా రెడ్డి చేస్తున్నారు. రాష్ట్రం అభివైపు కాకుండా అరాచకాల వైపు నడుస్తోంది. ఎటు చూసిన రాష్ట్రానికి అప్పులు తప్ప ఏం కనిపించడం లేదు. ప్రజలపై పన్నులు వేసి వాటితో వాటితో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు డ్రామాలు వేస్తున్నారు. దళితులపై దాడులు జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే ఎక్కువ అయ్యాయి. మాస్క్ అడిగినందుకు సుధాకర్ ను పిచ్చి వాడిని చేసి చంపేశారు. కొండేపీలో ఓ దళిత మహిళలను ట్రాక్టర్ తో తొక్కించి చంపేశారు. అక్రమ ఇసుక రవాణ ఆపినందుకు దళితుడికి పోలీసు గుండు కొట్టించి అవమానించారు. ఇవన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ది చెబుతారని బి కే పార్థసారథి తెలిపారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**- కుమ్మర శాలివాహన కన్వీనర్ పోతులయ్య**



**రామగిరి మేజర్ న్యూస్:** హిందూపురం పార్లమెంట్ రాష్ట్ర నియోజకవర్గ రామగిరి మండల కేంద్రంలో ఆదివారం స్థానిక కుమ్మర శాలివాహన కుటుంబాలను మాజీ మంత్రి పరిటాల సునీత ను కలిసి రాబోయే ఎన్నికల్లో పరిటాల సునీతమ్మకు అండగా ఉండి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టిడిపి కుమ్మర శాలివాహన సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.పోతులయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర డైరెక్టర్ ఓబులపతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క కుమ్మర వ్యక్తి సమైక్యమై టిడిపి గెలిపించే బాధ్యతను తీసుకోవాలని టిడిపి అధికారంలోకి రాగానే శాలివాహన కమిటీ ద్వారా మన సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి కోసం కృషి చేద్దామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భానుకోట రామాంజనేయులు, కందుకూరు నారాయణస్వామి, పెనుగోలు లక్ష్మీనారాయణ, వన్నూరప్ప, హరి, పెనుగోలు పోతులయ్య, పామిడి ఓబులేసు, చికెన్ వెంకట రాముడు, నరసింహులు, శాలివాహన, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉషశ్రీ చరణ్‌కు అడుగడుగునా నీరాజనం..

**- గ్రామాల్లో మంత్రిపై పూలవర్షం**





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హరిపురం, కురుబ వాండ్లపల్లి, మోటార్ వారి పల్లి, చిన్నపరెడ్డిపల్లి, అమ్మవారు పల్లి, గుటూరు, వెంకటగిరి పాలెం, చంద్రగిరి, గొల్లపల్లి, దుద్దేబండ, గ్రామాల్లో రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆత్మీయ పలకరింపు చేపట్టారు. కురబవాండ్లపల్లి సర్పంచ్ నాగమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ఆత్మీయ పలకరింపులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలువురిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కురువాండ్లపల్లి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వాలంటర్లు సక్రమంగా పేదవారికి అందాల్సిన పథకాలు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. హాజరు సమయపాలన పాటించాలని వాలంటీర్లకు తెలియజేశారు. గ్రామాల్లో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ అని చేసుకుందామని అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై తెలుగుదేశం పార్టీ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్ నాగులూర్ బాబు, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ సల్ల సూర్యప్రకాశ్ రెడ్డి, సర్పంచులు నాగమూర్తి, గౌతమి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సుగుణాకర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, మారుతీ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కొండల రాయుడు, కొండపల్లి గోపాల్ రెడ్డి, మరవ పల్లి నారాయణ, ఆంజనేయులు, నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రియాజ్ అహ్మద్ మేనకోడలు వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాసన్ అకాడమీలో భారీ అగ్నిప్రమాదం



**-వరుస ప్రమాదాలపై పలు అనుమానాలు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలసముద్రం వద్ద ఉన్న నాసిన్ అకాడమీలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభ వించింది. ఇటీవల భారత ప్రదాని చేతుల మీదుగా ఈ అకాడమీ ప్రారంభించడం జరిగింది. అయితే ఆదివారం ఉదయం ఒక్క సరిగా మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోనికి తెస్తున్నట్లు సమాచారం. ఈ అగ్నిప్రమాదానికి కారణాలు తెలియవలసివుంది. ఇది ప్రమాదవుశాత్తు సంభవించిందా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్న విషయాలు తెలియరావాల్సి ఉంది. ఈ విషయంపై భద్రత సిబ్బందిని సంప్రదించగా మంటలు వ్యాప్తి చెందిన వెంటనే అర్పివేశామని, నష్టం ఏమి జరగలేదని, ఇతరులు లోపలికి అనుమతించమని తెలిపారు. అయితే గతంలో కాంపౌండ్ గోడ కూలిపోయిన ఘటన చోటుచేసుకోవడం, ఇప్పుడు అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంపై మండల వాసులు పలు అనుమనాలు వ్యక్తం చేస్తున్నారు.

# టిడిపి నాయకుడు రంగనాయకులు మృతి

**-నివాళులర్పించిన బికె పార్థసారథి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం గౌనివారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రంగనాయకులు అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి వారి ఇంటికి వెళ్లి రంగనాయకులు భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్థసారథి వెంట కన్వీనర్ సోమశేఖర్, సిద్దలింగప్ప, నీరుగంటి చంద్ర, దేవా నరసింహప్ప యాదవ్, అజంతుల్లా, నీలకంఠ రెడ్డి, బెల్లాల్ చెరువు చంద్ర, జయరాం, మాజీ సర్పంచ్ తిరుపాల్, ఉత్తమ్ రెడ్డి, రంగనాథం, వేణు రాయల్, చాకలి రామచంద్ర, మల్లాపల్లె వెంకటరెడ్డి, మరెడ్డిపల్లి నరసింహులు, ఫిరోజ్ ఖాన్, శ్రీనివాసులు, మని శేఖర్ రెడ్డి, అగిసం భరత్ కుమార్, బొబ్బిలి రామ్మోహన్, కురువ మల్లికార్జున, సోమశేఖర్, జి.నాగభూషణం, శీనప్పల్లి రవి కుమార్, కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు, నాగేంద్ర, మల్లికార్జున, ఇమామ్ సాబ్, రాఘవేంద్ర వాల్మీకి, తలారి శ్రీనివాసులు, మధుసూదన్, సునీల్ కుమార్, చాంద్ బాషా, మురళీ, మేకల నర్సింహులు, రాజేష్, అనిల్ కుమార్, లక్ష్మీనర్సు, రామకృష్ణ, గంగాధర్, ఆంజనేయులు, రంగప్ప, వెంకట్రామప్ప, లక్ష్మి నారాయణ, పగడాల ప్రభాకర్, అజ్మతుల్లా, బూదిలివాండ్లపల్లి బాలకృష్ణ, మరెడ్డిపల్లి నరసింహప్ప, వెంకట రంగారెడ్డి, పులేరు గంగాధర్, ఈశ్వరయ్య, చాకల రామచంద్ర, పులేరు మఠం శ్రీనివాసులు, జరిపిటి రామచంద్ర, రెడ్డప్ప, రంగ్లానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశానికి

# భారీగా తరలి వెళ్లిన శ్రేణులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం నుంచి ఆదివారం అనంతపురంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమావేశం ఉన్నందున పెనుకొండ నియోజకవర్గం నుంచి పీసీసీ ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహులు ఆధ్వర్యంలో 40 వాహనాలతో ఊరేగింపుగా వెళుతూ పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కాంగ్రెస్ వర్ధిల్లాలని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అనంతపురం వెళ్లారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కొత్తపల్లి బావిరెడ్డి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అనంతపురం పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై రాజన్న బిడ్డను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఉంటే రైతులు బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆదివారం అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటీ శ్రీధర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి బూచేపల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన బావి రెడ్డిని సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జ్ నరసింహులు, మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ రామ్మోహన్ యాదవ్, దస్తగిరి, పూల బాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఆదివా రం భవన నిర్మాణ కార్మిక సంఘం మండ ల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భం గా సిఐటియు మండల అధ్యక్షులు కుల్లయప్ప మండల కార్యదర్శి శ్రీ రాములు మాట్లా డుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గతంలో ఆందోళన కార్యక్రమాలు చేసిన ప్పటికీ కూడా అధికా రులు స్పందించడం లేదు భవిష్యత్తులో భవన నిర్మాణ కార్మి కుల సమస్యల పై దసల వారీగా ఆందో ళన కార్యక్రమాలు చేపడతామని సిఐటి యు నాయకులు డి మాండ్ చేశారు. ఈ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా కిష్టప్ప , సహాయ కార్యదర్శి కేశవ ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు మండల అధ్యక్షులు కుల్లయప్ప, మండల కార్యదర్శి పోరాటాల శ్రీరాములు,రమణ, సూరి ,రవి, శ్రీనివా సులు మహేష్, సురేం ద్ర, చాంద్ బాషా కేశవ , అంజనప్ప ,నాగరాజు, వెంకటేష్, సూర్యనారా యణ, అల్లా బక్షు, అలీ , సంఘం సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.. మద్దతు ఇవ్వండి

### – ఆర్యవైశ్య సంఘం నాయకులను కోరిన చిందనూరు నాగరాజు



రాయదుర్గం టౌన్ న్యూస్ : అనంతపు రంలో కేటీఆర్ ఫంక్షన్ హాలులో ఆదివా రం జరిగిన ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారానికి ఆర్యవైశ్య మహాస భ రాష్ట్ర అధ్యక్షులు చిన్నిరామ సత్యనా రాయణ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సభలో వాళ్లు మాట్లా డుతూ బహుజన్ సమాజ్ పార్టీ తరపున రాయదుర్గం నియోజక వర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా చిందనూరు నాగరాజు పోటీ చేయుచున్నారని, జిల్లాలో ఉన్న , రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన ప్రతి ఆర్యవైశ్యులు ఆయనకి సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగినది. ఈ సభలో జిల్లా ఆర్యవైశ్యులకు రాయదుర్గం నియోజకవర్గము అయినటువంటి ఆర్యవైశ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెదేపా నాయకుడి మృతికి పల్లె సంతాపం



ఓబుళదేవరచెరువు, మేజర్న్యూస్ : మండలంలోని కొండక మర్ల పంచాయతీ మునెప్పగారిపల్లికి చెం దిన తెదేపా నాయకుడు రామక్రిష్ణా రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా, ఫోన్ ద్వారా మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించి, ఆపై తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంలోనే పార్టీ నాయకులతో ద్వారా రూ. 10వేలు ఆర్థిక సాయంను అందించారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ రాజారెడ్డి, నాయకులు జాకీర్ అహ్మద్, బడిశం రామాంజినేయులు, గంగాద్రి, శంకర, చంద్రాయుడు, ఇర్షాద్, బడిశం నరసింహులు, ప్రభాకర్రెడ్డి, నాగిరెడ్డి, మదుసూధన్రెడ్డి పాల్గొన్నారు.

## జయహో బిసి సదస్సును జయప్రదం చేయండి

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో పూజలు నిర్వహించి మడకశిరా నియెజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి, అధ్వర్యంలో అక్కడి నుండి డిజె సంబరాలతో ర్యాలీగా బయలుదేరి వాల్మీకి విగ్రహానికి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి .నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా శ్రీ లక్ష్మీ ప్యాలెస్ కు చేరుకోంటారు .అక్కడ సభ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బికే పార్థసారథి, మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర అబ్జర్వర్ పులివెందుల పార్థసారథి రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఐదు మండలాల నాయకులు విచ్చేయుచున్నారు. కావున మండలంలోని నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరుచున్నారు.

# సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వ బలం : ఎమ్మెల్యే



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమమే వైసిపి ప్రభుత్వం బలమని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఓడిసి మండలం సున్నంపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగుట్లపల్లికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి పలువురు పార్టీలో చేరుతున్నా రన్నారు. పార్టీలో చేరిన వారిలో వడ్డే వేపన్న, శ్రీనివాసులు, జయమ్మ, పల్లపు రమణమ్మ, చల్ల లక్ష్మీనారాయణ, అంజప్ప, జెరిపిటి వెంకట స్వామి, తదితరులు సుమారు 30 కుటుంబాల వారు వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని ఎమ్మెల్యే చేపట్టిన కార్యక్రమాలను ఆకర్షించి పార్టీలో చేరామన్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో వైసిపి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**– విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తాం –పూర్వ విద్యార్థులు**



లేపాక్షి మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో ఆదివారం నాడు 1994-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రిన్సిపల్ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురుకుల పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించడం సంతోషకరమన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించడం నేటి విద్యార్థి లోకానికి ఆదర్శం అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాలయాలు అన్ని వర్గాల విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉన్నత విద్యను ప్రసాదిస్తున్నాయన్నారు. లేపాక్షి గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించిన పలువురు ఉన్నత ఉద్యోగాలను చేస్తూ నేటి విద్యార్థి లోకానికి మార్గదర్శకులుగా నిలవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జ్యోతిబాపూలే విగ్రహంతో పాటు పైలాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన ఆచార్యులు నాగేశ్వరరావు, రెడ్డప్ప నాయుడు, శాంత లక్ష్మి, కేశవులు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు రామాంజనేయులు, మునయ్య, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

### – ఒకరి పరిస్థితి విషమం

**నల్లమాడ, మేజర్ న్యూస్** : నల్లమాడ పంచాయ తీలోని ఎద్దులవారి పల్లి తాండ, గుర్రమ్మ కొట్టాలు మధ్యలో ఆది వారం జరిగిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ప్రమాదంలో ఒడిసి మండలంలోని టీ. కుంట్లపల్లి గ్రామా నికి చెందిన తిరుపాలు కాలు విరిగడంతో కదిరిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలకై బంధువులు చేర్పిం చారు. పులగం పల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ ద్విచక్ర వాహనంలో వేగంగా వచ్చి వ్యక్తి ఢీకొన్నట్లు గుర్తించారు. నల్లమాడ పోలీసులకు ఇరు వర్గా ల ఎలాంటి ఫిర్యా దులు అందలేదని పేర్కొన్నారు. అయితే ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగా త్రులను వివిధ ఆస్ప త్రికి తరలించి చికిత్సలు అందించు కుంటున్నట్లు తెలు స్తోంది. ఒడిసి మండలం టీ.కుంట్ల పల్లి గ్రామానికి తిరు పాలు నల్లమాడలోనే వివాహం చేసుకొ న్నారు. ఇక్కడ నే ఉంటూ ప్రతిరోజు బేల్దారి పనులు చేసు కుంటూ, రెండు, మూ డు రోజుల కోమారు తన స్వగ్రామం టీకుం ట్లపల్లి వద్దకు వెళ్లేవాడని బంధు వులు తెలిపారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం స్వగ్రా మానికి వెళ్లాల్సి ఉండ గా రాత్రి పొద్దు పోవ డంతో బంధువులు ఉదయాన్నే వెళ్ళమని చెప్పడంతో ఆగి ఆది వారం ప్రయాణం చేయ డం జరిగిందన్నారు. నల్లమాడ నుంచి టీ.కుంట్లపల్లికి ప్రయా ణిస్తుండగా ఎద్దుల వారిపల్లి తాండ సమీపంలో రోడ్డు ప్రమాదం గురై కాళ్లు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నట్లు బంధువులు తెలిపారు. అదేవిధం గా సాయికుమార్ స్వగ్రామం పులగంపల్లి కాగా అత్తవారిల్లు. కర్ణాటక నాగేపల్లి కావడంతో పులగం పల్లి గ్రామం నుంచి బయలుదేరి మార్గ మధ్యంలో ఈ సంఘ టన చోటు చేసుకు న్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో తిరు పాలకు తీవ్రంగా గాయ పడి కాలు విరగడం జరిగిందని, సాయి కుమార్ కు ఎటువంటి గాయాలు కాలేదు. సంఘటనకు సంబం ధించి



వివరాలు పోలీసులు విచారణ తెల్లాల్సి ఉంది. నల్ల మాడ పోలీసులకు ఎక్కడైతే చికిత్స పొందుతున్నారో అక్కడ నుంచి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తే దాని ప్రకారమే కేసు నమోదు చేయనున్న ట్లు నల్లమాడ పోలీ సులు పేర్కొం టున్నారు.

## రమానందన్‌కు అణమ్మదేవి ఆలయ కమిటీ సభ్యులు సన్మానం



లేపాక్షి మేజర్ న్యూస్: కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరానికి గ్రామ దేవత అయినటు వం టి శ్రీ అణమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యు లు ఆదివారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్ణం రామానందన్ ను కలిసి చైర్మన్ గా ఎన్నికైనందుకు ఆయనకు అభినందలు తెలియజేసి,అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని బహుకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రమానందన్ అణమ్మ దేవి ఆలయ అభివృద్ధికి కృషి చేశారని. ఆయన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ గా నియామకం కావడం సంతోషదాయక మన్నారు. అదేవిధంగా లేపాక్షి ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడా నికి మీ కృషి ఎంతో అవసరమని తెలియజేశారు. అనంతరం వారికి రమానందన్ తేనేటి విందు ఏర్పాటుచేసి ధన్యవాదాలు తెలియజేశారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న మహిళ అరెస్ట్

అమడగూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి డిఎస్పీ, నల్ల మాడ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై బలరా మయ్య, హెడ్ కానిస్టే బుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ చంద్రహాస్, మహిళా కానిస్టేబుల్ హర్షియా బేగం కర్ణాటక నుంచి వస్తున్న వాహ నాలను చేపట్టారు. కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న పత్రవాం డ్లపల్లి యాద గిరి మణమ్మ మండ లం లోని సంగీతం పల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకోవ డం జరిగిందని, ఆమె వద్ద నుంచి 56 విస్కీ 90 ఏంఎల్ మద్యం ప్యాకె ట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిం దన్నారు. కేసు నమో దు చేసి రిమాండ్ నిమి త్తం కదిరి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

## జూదరుల అరెస్ట్

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోడి పల్లి గ్రామం ముత్తరాయన దేవస్థానం సమీపంలోని వక్క తోటలో ఆదివారం పేకాట ఆడుతున్న 7 మంది పేకాట రాయుళ్ల ను ఎస్సై లావణ్య సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3050 నగదును స్వాధీనం పరుచుకున్నారు. కేసు నమోదు చేసి వీరిని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై్య తెలిపారు.

# వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం

## - క్రేన్‌తో గజమాల వేసి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





కదిరి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్ర వ్యాప్త పర్యటనలలో భాగంగా ఆదివారం చిత్తూరు జిల్లా నుంచి పర్యటన ముగించుకొని శ్రీ సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించారు. కదిరి పట్టణానికి వైఎస్ షర్మిల చేరుకోగా.. జీవిమాను కూడలిలో ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికారు. ఆపై క్రేన్‌తో గజమాల వేసి సత్కరించారు. వైఎస్ షర్మిల రాక సందర్భంగా పెద్ద ఎత్తున చేరుకొని జై కాంగ్రెస్.. షర్మిళ నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు. కాన్వాయ్ నుండే షర్మిల నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆపై అంబేద్కర్ కూడలిలో నందు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శ్రీహరిప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికారు. ఆపై కార్యకర్తలు, నాయకులకు అభివాదం చేస్తూ షర్మిల ముందుకు కదిలారు. వైఎస్ షర్మిల వెంట సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రజలే వైఎస్ఆర్‌సీపీకి స్టార్ క్యాంపెయినర్లు..

## - ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు మాట్లాడుతున్నారు..

## - పెద్ద మోసగాడు పయ్యావుల కేశవ్..

## - వైసీపీ నాయకులు




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : టిడిపికి దళారులు,పెత్తందారులు ఎన్నికల స్టార్ క్యాంపెయినర్లని, వైఎస్ఆర్‌సీపీకి గత నాలున్నర ఏళ్ల పాలనలో సంక్షేమ పథకాలు పొందిన ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి , పెనుకొండ ఎమ్మెల్యే ఎం.శంకరనారాయణ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ఈనెల 27న ఉరవకొండ పర్యటన సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు ఫ్రస్టేషన్‌లో మాట్లాడినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. చంద్రబాబు పచ్చి మోసకారి అని, ఆయన మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలను అందించే హంద్రీనీవా ప్రాజెక్టును 40 టిఎంసీలకు ఎన్టీఆర్ రూపకల్పన చేస్తే,దా నిని 5 టిఎంసీలకు కుదించిన మహాను బావుడు చంద్రబాబుది అన్నారు. మళ్లీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 40 టిఎంసీలకు హంద్రీనీవా ప్రాజెక్టును పెంచుతూ జీవో తీసుకువచ్చి నిధులు విడుల చేసి 90శాతం పనులు చేశారని గుర్తు చేశారు. తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత హంద్రీనీవా ద్వారా రిజర్వాయర్లన్ని నీటితో నింపారని, ఎక్కడ చూసిన బోర్లలో భూగర్భ జలాలు పెరిగి రైతులు సంతోషంగా పంటలు వేసుకుంటు న్నారన్నారు. చంద్రబాబు పాలనకు జగన్ పాలనకు పోలికే లేదన్నారు. ఇక ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అనేక ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నా పీఏబీఆర్‌కు అధికారికంగా 10 టీఎంసీలు తీసుకురాలేకపోయారని, సీఎం వైఎస్ రాజశేఖర్ సీఎం అయిన తరువాత 10 టీఎంసీలు తీసుకువచ్చా మన్నారు. కేశవ్ అవినీతిపై మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఆరోపించారు. పచ్చి మోసకారి, బ్లాక్‌మెయిలర్, కోతలరాయుడు పయ్యావుల్ కేశవ్ అని, ఉరవకొండ నియోజకవర్గంలో ప్రాజెక్టుల కింద ఒక్క ఎకరాకు నష్టపరిహారం ఇప్పించారా అని ప్రశ్నించారు. అమిద్యాల, రాకెట్ల లిఫ్ట్ ఇరిగేషన్‌కు సైందవుడిగా అడ్డుపడింది కేశవ్ అన్నారు. ఇప్పేరు చెరువుకు నీరందించే పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకుండా అతని ఆత్మహత్యయత్నానికి కారకుడు కేశవ్ అన్నారు. స్వార్థపరుడు, అవినీతిపరుడైన పయ్యావుల కేశవ్‌ను శాశ్వతంగా ఉరవకొండ ప్రజలు ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు.

## నాడు - నేడు ద్వారా

# పాఠశాలల అభివృద్ధేలక్ష్యం..

## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలే మారాయని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం వైసిపి క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లు ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రస్తుతం పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. అంతేగాక గోరుముద్ద, విద్య కానుక, విద్యా దీవెన, అమ్మ ఒడి, తదితర పథకాల వల్ల విద్యార్థులకు అనేక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. విద్యా విధానమే పూర్తిగా మార్చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ ముందుండాలని ఆయన కోరారు. అంతేగాక ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాడిశెట్టి శ్రీనివాసులు, పీవీ రమణారెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, ఎం ఈ కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కందికుంట సమక్షంలో

# తెదేపాలోకి చేరిక

నంబులపూలకుంట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలిచెలమల పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కందికుంట వెంకటప్రసాద్ రాక సందర్భంగా మండల, పంచాయతీ తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కందికుంట సమక్షంలో మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, పుల్లా జనార్ధన్ యాదవ్, పుల్లా చిన్నయ్య, మాజీ సొసైటి డైరెక్టర్ గంగిరెడ్డి, వేణుగోపాల్, భాస్కర, వెంకటరమణ, రామమోహన్, రామక్రిష్ణ, ప్రభాకర్, ఆంజినప్ప, గోపాలపురం గ్రామస్తులు రామాంజులు, ఆంజినేయులు, ఓబులేసు, వేణుగోపాల్, రవీంద్రనాయక్, ఈశ్వర్‌నాయక్, మోహన్‌నాయక్, జోగివారిపల్లి కి చెందిన రామాంజులు, దేవేంద్ర, మధు, శ్రీరాములు, అశోక్, ఆంజినేయులు, గంగాద్రి, తిరుపతయ్య, నరేస్, మాతంగి వెంకటేష్, బన్ని, రత్నం, గంగాద్రి, విజయ్‌కుమార్, గోపాల్‌నాయక్, సుధాకర్‌లు పార్టీలో చేరగా, వారందరికీ కండువాలు వేసి ఆహ్వానించారు. మరో రెండు నెలలు పార్టీ కోసం మీరంతా కష్ట పడి పనిచేస్తే వచ్చే ఐదేళ్లు మీకోసం నేను పనిచేస్తానంటూ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు రక్షణచట్టం తెచ్చేది తెలుగుదేశం పార్టీనే..

బుక్కపట్నం మేజర్ న్యూస్: బుక్కపట్నం మండలం జానకంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడింది తెలుగుదేశం పార్టీ మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత నందమూరి తారక రామారావు దని అనంతరం రిజర్వేషన్లను పెంచి పదవుల్ని ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతేకాకుండా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. అన్ని వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని బీసీ కుటుంబ సభ్యులకు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నారాయణ స్వామి, బీసీ నాయకులు చెన్నప్ప,రమణ, గంగాద్రి,జానకంపల్లి రమణ,తెలుగుదేశం పార్టీ వెంకట్ రాముడు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# షర్మిల రాకతో

## కాంగ్రెస్‌లో నూతన ఉత్తేజం..

















## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటం

**– ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికు లను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వా లు పూర్తిగా విఫలమ య్యాయని ఏఐయు సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయు లు విమర్శించారు. ఆదివారం భవన కార్మి కుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణంలో పని చేస్తున్నారని, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు లేక కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని భవన నిర్మాణ కార్మికు లకు సంక్షేమాన్ని నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి భవన నిర్మాణ నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టిందని ఆరోపిం చారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాద సమయంలో మరణిం చిన పనిలో ఏమన్నా గాయపడిన అంగవై కల్యం చెందిన ఇటువంటి సమయంలో సంక్షేమ నిధుల ద్వారా కార్మిక నా కుటుంబా నికి వచ్చేవని, ఇప్పుడు ఏ ఒక్క కార్మికునికి సహాయం అందడం లేదని విమర్శించారు. భోన నిర్మాణ కార్మికు లకు ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసి ప్రతి కార్మికున్ని ఆదుకోవాల ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇళ్ల స్థలా లు, ఇల్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా కన్వీనర్ రామచంద్ర, సిపిఐ మండల కార్యద ర్శి చలపతి, మండల భవన నిర్మాణ కార్మిక నాయకులు అంజిన ప్ప, రమణ, దేవేంద్ర, గంగరాజు, వాన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షనర్లకు సంబంధించి 12వ పి.ఆర్.సి నివేదిక సమర్పించేకి ఆలస్యం అవుతుం దని, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సూర్యుడు, రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నగరం లోని ఆ సంఘం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ బకాయిలు, చెల్లించలేదు, ఏపీజిఎల్ఐ మిచూరిటీ మరియు లోన్లు దరఖాస్తు చేసినప్పటికీ అవి ఇంతవరకు జమ చేయబడలేదు వెంటనే జమ చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్లు జమ చేయడం లేదు, హెల్త్ కార్డుల ద్వారా సత్వరమే వైద్యం అందేలాగా చూడాలి



వేతనాలు ప్రతినెలా ఒకటవ తేదీన చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె చంద్రశేఖర్,రాష్ట్ర కౌన్సిలర్స్ శివయ్య చారి,పణి భూషణ్ ,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ,సీనియర్ నాయకులు కిష్టప్ప ఎం. సురేష్ బాబ్జి నాయక్ ఎస్.సురేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 31న మాదిగల ఆత్మీయ మహా సమ్మేళనం

**– పోస్టర్ల ఆవిష్కరణ**

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ నెల 31న జరిగే మాదిగల ఆత్మీ య మహా సమ్మేళ నంను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యో గ సమాఖ్య జిల్లా అధ్యక్షులు కోరారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా లో మాదిగ మేధావులు, ఉద్యోగస్తులు, విద్యా ర్థులు సమావేశం నిర్వహించారు. మాదిగలు రాజకీయం గా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారిని అన్ని రంగాలలో చైత న్యం చేసేందుకు కృషి చేయడం జరుగుతుం దన్నారు.మాదిగల ఐక్య త కోసం ఏర్పా టు చేసిన మాదిగల ఆత్మీయ మహా సమ్మేళనం విజయ వంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజక వర్గంలోని మాదిగ జాతి ముద్దు బిడ్డలు 31 వ తేదీ అనంతపురం అంబే ద్కర్ భవనం నందు జరిగే మహా సమ్మేళ నంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సంపత్ కుమార్, ఆనంద్,రాంప్రసాద్,నాగప్ప శ్రీనివాసులు, నాగ భూషణం,పలక ఆంజనేయులు, నాగేంద్రనాథ్ నాగరా జు,విశ్వనాధ్,నరసింహ చిన్నపయ్య, గంగా ధర్, కోలా రమణ, విజయ్, బురుజు ఆంజనేయులు, హరి, వేమనారి, లక్ష్మన్న, గంగాధర్ కళ్యాణ్, పవన్, శివ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై చంద్రబాబు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**– ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీం కోర్టులో విచారణ నడుస్తోందని, ఈ కేసులో టీడీపీ పార్టీ తరపున ఇన్ ప్లీడ్ కావాలని, తద్వారా ఎస్సీ వర్గీకరణ పై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ కోరారు. ఆదివారం నగరంలోని ఎంఈఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉరవకొండలో జరిగిన రా..కదలిరా సభలో ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకత గురించి మాట్లాడినం దుకు, భవిష్యత్తులో మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో 1997 లోనూ, 2000– 2004 మధ్య కాలంలోనూ ఐదేళ్ల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. అయితే 2004 లో కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణకు సాంకేతిక కారణాలను చూపి సుప్రీంకోర్టులో మాలలు రద్దు చేయించడం జరిగిందన్నారు. ఆ తర్వాత 2014 అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారు ఎస్సీ వర్గీకరణ ను పట్టించుకోని కారణంగా అది అమలు కాలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పట్ల మరింత నిర్లక్ష్యంతో ఉందన్నారు. మంద కృష్ణమాదిగ పోరాటాల ఫలితంగా ఇటీవల హైదరాబాద్ లో జరిగిన మాదిగల విశ్వ రూప మహాసభకు ముఖ్య అతిథి హాజరైన



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాదిగలకు వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం కోసం కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గూబ అధ్యక్షతన 5 మంది సభ్యులతో కేంద్ర కమిటీ నియమించడం జరిగిందని, కమిటీ సుప్రీం కోర్టు విచారణలో కూడా వర్గీకరణకు అనుకూలంగా కోర్టుకు కేంద్రం తరపున అవసరమైన సమాచారం అందిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ కూడా మాదిగలకు న్యాయం చేస్తామని చెప్తున్న కారణంగా అందుకు అనుగుణంగా సీనియర్ లాయర్ ను ఏర్పాటు చేసి వర్గీకరణ కు సహకరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత రావు, జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి కె.నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మోసం చేయడానికి ఇంటింటికి వైసీపీ..

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎమ్మెల్యే అనంత వెంకట్రామారెడ్డి ఏమోహం పెట్టుకుని ఇంటింటికి వైసీపీ తిరుగుతారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ప్రశ్నించారు. ఆదివారం ఆమె అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 22వ డివిజన్ బుడ్డప్ప నగర్ లో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకుని ఈ విధంగా మాట్లాడారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మరో మారు అర్బన్ ప్రజలను మోసం చేయడానికే ఇంటింటికి వైఎస్సార్ సీపీ కార్యక్రమం చేస్తున్నావా ఏ ముఖం పెట్టుకొని ఇంటింటికి తిరుగుతు న్నావని ప్రశ్నించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో మాటమంతి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను మీ సమస్యలు ఏమిటి అని అడుగుతుంటే స్థానిక మహిళలు కన్నీటి పర్యంతం అవుతూ నీ అవినీతి అరాచకాల వల్ల నష్టపోయినవారే కనపడుతున్నారని నువ్వు అర్బన్ లో ఇప్పటివరకు పేదవారికి ఇల్లులు ఇంకా ఇవ్వలేదని గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను గాలికి



వదిలేశారని వారికి సొంత ఇల్లు లేక బాడుగ ఇళ్లల్లో జీవనం సాగిస్తూ పెరిగిన విద్యుత్ చార్జీలతో బాడుగలకు సమానంగా విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వాపోతున్నారని తెలిపారు. ప్రజలు వైసీపీ నమ్మే పరిస్థితిలో లేరని ఈసారి కచ్చితంగా జనసేన టీడీపీ పార్టీలకే ప్రజలు పట్టం కడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బార్‌ను తలపిస్తున్న సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్.!

**– స్కూల్లోనే మద్యం తాగి పదవ తరగతి విద్యార్థులు**
**– గత కొన్ని నెలలుగా సాగుతున్న వైనం**
**– తనిఖీలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారు?**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
అనంతపురం రూరల్ మండలం రాచనపల్లి సమీపంలో ఉన్న సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ మందు బాటిల్లతో బార్ ను తలపిస్తుంది. చదువు చెప్పాల్సిన విద్యాసంస్థలో ఒక టీచర్ గాడితప్పి అదే స్కూల్లో ఒక రూమును బార్ గా మార్చి రోజు అక్కడే మద్యం తాగుతూ పదవ తరగతి విద్యార్థులను విద్యార్థులను చితకబాదుతున్నాడు. ఆదివారం విద్యార్థులను చూసేందుకు వెళ్లిన తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ఏఐఎస్ఎఫ్ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుళాయి స్వామి, ఇతర నాయకులు అక్కడికి చేరుకొని సంసిద్ పాఠశాలలో ఒక రూమ్ లో ఉన్న వందలాది మద్యం బాటిళ్లను పరిశీలించారు. వారు



మాట్లాడుతూ పేరుకేమో ఇంటర్నేషనల్ పేరు చెప్పు కొని, విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి విద్యాసం స్థల లోపల తాగుబోతు లను పెట్టుకొని విద్యార్థుల ను చితకబాదుతున్న పట్టించుకోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లను తనిఖీ చేయాల్సిన విద్యాశాఖ అధికారులు అటువైపు వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజు, హరికృష్ణ, భీమేష్ ,సోము తదితరులు పాల్గొన్నారు.

## త్రో బాల్ ఛాంపియన్ షిప్ నిర్వహణకు దంపెట్లశివ ఆర్థిక సాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బత్తలపల్లి జడ్పీహెచ్ బాలికల హైస్కూల్లో జనవరి 27,28 తేదీల లో జరిగిన 8 వ సీనియర్ స్టేట్ మీట్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కు ముఖ్య అతిథిగా వెళ్లిన ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత దంపెట్ల శివ ఆర్థిక సాయం అందించారు. త్రోబాల్ స్టేట్ మీట్ నిర్వహించడానికి ట్రస్ట్ ఛైర్మన్ దంపెట్ల శివ ట్రస్ట్ తరుపున రూ.30,000 ఆర్థిక సహాయం అందజేశారు. త్రోబాల్ స్టేట్ చాంపియన్ షిప్ లో అనంతపురం బాలికల టీం మొదటి స్థానంలో గెలవగా ఆ టీం కు ట్రస్ట్ ఛైర్మన్ దంపెట్ల శివ 10,000 రూపాయలు ప్రోత్సాహకం ట్రస్ట్ తరుపున అందజేశారు.



# ఎఐసిటిఇ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**-పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా బిబిఎ, బిసిఎ కోర్సులు**
**- పిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎవి చంద్ర**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులు చదువుతున్న బి.బి.ఎ, బి.సి.ఎ, బిఎంహెచ్ కోర్సులను ఎఐసిటిఇ (ఆలిఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) తో అనుసంధానం చేయడం వల్ల డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారి పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లా మారుతుందని, కావున ఏ ఐ సి టీ ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ ఈ పి వల్ల ప్రాథమిక విద్యా వ్యవస్థ సర్వనాశనం అయింది అన్నారు. ఇప్పుడు మరల ఎన్ ఈ పి లో భాగంగా ఎఐసిటిఇ పరిధిలోకి బిబిఎ, బిసిఎ, బిఎంహెచ్ కోర్సులను తేవడం వల్ల ఈ ప్రభావం డిగ్రీ విద్యపై పడుతుందని తెలిపారు. ఏ ఐ సి టీ ఈ పరిధిలోని ఎంబిఎ, ఎంసిఎ, ఫార్మసీ కాలేజిలలో అధిక ఫీజులు చెల్లించలేక పేద విద్యార్థులు డిగ్రీ వైపు వెళ్తున్నారని తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో బి బి ఏ, బి బి సి లాంటి కోర్సుల అందిస్తున్న డిగ్రీ కాలేజీలపై ఇలాంటి బారాన్ని మోపడం సరైనది కాదన్నారు. కావున డిగ్రీ విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానంలో భాగమైన ఏఐసిటిఈ లో డిగ్రీ విద్యా వ్యవస్థను భాగస్వామ్యం చేయాలనే ఆలోచనను ఆపాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డిగ్రీ కళాశాలలకు గ్రేడింగ్ పద్ధతి నిర్మించి తక్కువ ఫీజులు ఇవ్వడం వల్ల కళాశాలలు మూతపడే స్థాయికి చేరుకొని ప్రయివేట్ రంగం కూడా నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విద్యాసంస్థలపై మరింత భారాన్ని మోపే ఇలాంటి అనాలోచితి నిర్ణయాలు ఆపి పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశం కల్పించే విధంగా యూనివర్సిటీలో పరిధిలోనే డిగ్రీ విద్యా వ్యవస్థను ఉంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.